# Pattu Jyothi
# పట్టుజ్యోతి
తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 17, Issue No. 6 & 7 E-mail : pattujyothi67@yahoo.com Jan & Feb 2015
Postal Regn. No.H/SD/297/15-18 Postal Regn. No.70432/1998 Price : 50 Paisa


## పట్టుశాలి సంక్షేమ సంఘం టెక్కలి (శ్రీకాకుళం జిల్లా)

తే 30-11-2014 దీ ఆదివారం కీ॥ శే॥ మలిపెద్ది నారాయణ మూర్తిగారి తోటలో కార్తీక వన భోజనమహోత్సవము (పిక్నిక్) మరియు సర్వసభ్య సమావేశము జరిగినది. శ్రీ మాదుగుల గణేశ్వరరావు రిటైర్డ్ టీచరు గారి ప్రార్ధనతో సమావేశము ప్రరంభమయినది. ఈ సమావేశమునకు రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ జల్లేపల్లి గిరిధర్‌గారు అధ్యక్షత వహించిరి మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొండేటి బసవ రాజు గారు, జిల్లా కార్యదర్శి, శ్రీ ఎ. హరిబాబు గారు శ్రీకాకుళం పట్టణ కార్యదర్శి శ్రీ యం. యర్రన్న బాబు గారు, శ్రీ ఆట్ల లక్ష్మీ నారాయణ గార్లు హాజరయిరి. ఈ సర్వ సభ్యసమావేశములో 2014-15 & 2015-16 2 సంవత్సరములకు గాను నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. ఈ కార్యక్రమమునకు కోటబొమ్మాళి, నౌపడా పూండి, సాకిపల్లి కొత్తూరు మొ॥ గ్రామముల నుండి కూడ అనేక మంది హజరయిరి.

| | | |
|---|---|---|
| అధ్యక్షులు | : | శ్రీమలిపెద్ది మధుసూధన రావు |
| ఉపాధ్యక్షులు | : | శ్రీ బుద్దు బింబాధర రావు |
| | | శ్రీ మాదుగుల రామారావు |
| ప్రధాన కార్యదర్శి | : | శ్రీ కొండేటి చంద్రశేఖర రావు |
| కన్వీనర్లు | : | శ్రీ దుంపా శ్రీనివాస్ |
| | | శ్రీ దున్న సాంబశివ రావు |
| జాయింట్ సెక్రటరీ | : | శ్రీ బుద్దు నందికేశ్వర రావు |
| | | శ్రీ అద్దా సురేష్ |
| ట్రెజరర్ | : | శ్రీ ఆట్ల పార్వతీశం |
| | | శ్రీ దండా శ్రీ రామమూర్తి |

మరియు 27 మంది కార్యవర్గసభ్యులు.

ఈ సమాశములో పట్టుశాలి సంఘమునకు అనేక సేవలందించి ఈ మధ్య కాలములో స్వర్గస్తులయిన శ్రీ మలిపెద్ది నారాయణమూర్తి అధ్యక్షులు వారిసేవలను గుర్తుచేసుకుంటూ ఆయన మృతికి సంతాప సూచకముగా రెండు నిముషములు మౌనము పాటించి నివాళులు అర్పించిరి. గత రెండు సంవత్సరములు సంఘమును అభివృద్ది బాటలో నడిపించిన శ్రీ కొండేటి చంద్రశేఖరరావు, కార్యదర్శి గారు తన నివేదికలో సంఘ కార్యకలాపములు వివరించిరి.

టెక్కలిలో ప్రతీ సంవత్సరము భావనా ఋషి పండుగ జరిపించుచున్నాము. తే 5.9.2014 దీ గురుపూజ దినోత్సవమున ప్రతిభ చూపిన విద్యార్ధులకు ప్రోత్సాహక బహుమతులుగా రూ. 4500/-అందించుట జరిగినది. టెక్కలి పట్టణ కుల బంధువులలో పేదవారికి ప్రతీ నెలా రూ. 200/-చొ॥ పెన్షనుగా 10 మందికి రూ. 2000/- ఇవ్వడము జరుగుచున్నదిని తెలియజేస్తూ సంఘమునకు రూ. 937791/-లు నిధులు బ్యాంకు ఖాతాలో యున్నట్లు తెలియజేసిరి. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జల్లేపల్లి గిరిధర్ గారు మట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కొరుకు ఒక నిధి ఎర్పాటు చేసుకోవలసినదిగా సూచించిరి. శ్రీ కొండేటి బసవరాజు రాష్ట్రకార్యదర్శి మట్లాడుతూ సంఘములు అభివృద్ధి చెందవలసిన ఆవశ్యవత తెలియజేస్తూ జిల్లాలో గల సంఘముల కార్యక్రమములు వివరించిరి.

శ్రీ అల్లంశెట్టి హరిబాబుగారు మాట్లాడుతూ అందరనూ కలుపుకొనిపోతూ సమిష్ట నిర్ణయములతో ముందుకు సాగాలని కోరిరి. శ్రీ యం. యర్రన్న బాబుగారు మట్లాడుతూ సంఘ పురాబివృద్దికి అందరూ కష్టపడాలని తెలియజేసిరి.

ఈ సమావేశములో స్త్రీలకు, విద్యార్ధినీ విద్యార్ధులకు అనేక ఆటల పోటీలు, సాంస్క్రతిక కార్య క్రమములు నిర్వహించి బహుమతులు అందించిరి. పై కార్యక్రమములు శ్రీ కొండేటి అభ్యుతరావు టీచరు, శ్రీ దుంపా శ్రీనివాస్ టీచరు, శ్రీ అద్దా సురేష్ టీచరు సహకారము అందించిరి.

గత నెండు సంవత్సరములు సంఘ అభివృద్ధికి సహాయ సహకారములు అందించిన సంఘ సభ్యులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరున ధన్యవాదములు తెలియజేస్తూ శ్రీ దుంపా శ్రీనివాస్ గారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

- కోండేటి చంద్రశేఖరావు - ప్రధాన కార్యదర్శి

## కాల భైరవ వ్రతకథ

పూర్వం ఒక సారి బ్రహ్మదేవుడు, విష్ణువు, శంకరుడు, ఇంద్రుడు -వీరిలో పరస్పరంగా “మనలో ఎవరు శ్రేష్ఠుడు” అని ఒక పోటీ ఏర్పడింది.“మీ అందరికంటే నేనే శ్రేష్ఠుణ్ణి”అని బ్రహ్మదేవుడు అన్నాడు. “కాదు, కాదు నేనే శ్రేష్ఠుడిని”అని విష్ణువు వ్యక్తం చేశాడు.“లేదు, మీ ఇద్దరికంటే నేనే మిక్కిలి శ్రేష్ఠుడిని”అని శంకరుడు పలికాడు ఇంద్రుడు ఇలా అన్నాడు - “దేవతలందరికీ రాజును. అలాంటప్పుడు మీ అందరికంటే శ్రేష్ఠుణ్ణి నేనెందుకు కాదు.”
ఈ రకంగా ఒకరికంటే ఒకరు నేనే గొప్పవాణ్ణి, కాదు నేనే గొప్పవాణ్ణి అని వారి మధ్యలో ఒక పోటీతత్వంతో కూడిన వాదన ప్రారంభమైంది.ఇలా వాదులాడుకుంటున్న సమయంలో బ్రహ్మ దేవుడు అహంకారపూరితుడై శంకరుణ్ణి అవమానకరమైన మాటలు అన్నాడు. బ్రహ్మ తనను నిందిస్తూ ఉంటే ఆ మాటలను సహింపలేక శివుడు మిగుల కృద్ధుడయ్యాడు. కోపగించాడు. రుద్రుడు రౌద్ర మూర్తిగా మరాడు. ఆ రౌద్రం, ఆ కోపంలోంచి వెంటనే ఒక పురుష రూపం కలిగిన భయంకరమైన తేజస్సు,ఆకారం గల ఒక పురు షుడు సృష్టింపబడ్డాడు.

అది మధ్యాహ్నం సమయం. మార్గశిర బహుళ పక్ష అష్టమి తిథి. వెంటనే ఆ కాలభైరవుడు శివునిముందు చేతులు జోడించి ,“పరమేశ్వరా! ఆజ్ఞ ఇవ్వండి” అన్నాడు.

అప్పుడు శివుడన్నాడు-“పద్మం నుండి పుట్టిన ఈ బ్రహ్మను నీవు ముందుగా దండించాలి. అందుకుగాను అతని ఒక ముఖాన్ని తీసేయాలి.”

వెంటనే కాలభైరవుడు తన ఎడమచేతి వేలిగోటితో బ్రహ్మదేవుని ఒక తలను తుంచివేశాడు. ఏ అంగం తప్పు చేస్తుందో ఆ అంగాన్నే దండిచాలనే నీతి మేరుకు బ్రహ్మదేవుని ఐదో శిరస్సు ఖండింప బడింది. దాంతో బ్రహ్మ చతుర్ముఖుడయ్యాడు.

అప్పుడు ఆ కాలభైరవుణ్ణి చూసి సాక్షాత్తు శివుడు ఈవిధంగా అన్నాడు-“నీవు సాక్షాత్తూ కాలునిలా ప్రకాశిస్తున్నావు కనుక‘కాల రాజు’ అని నీకు పేరు .ఈ జగత్తునంతా భరించడానికి నీవు సమర్ధుడవు. అటువంటి నిన్ను చూస్తే భయం కలుగుతుంది కనుక నీకు ‘భైరవుడు’అని మరోక నామం. దుష్టబుద్ధిగలవారిని చూసి కోపగించి సంహరిస్తావు కనుక సర్వలోకాల్లో ‘ఆమర్దకుడు’అనే కీర్తిని పొందుతావు. అంతేగాక భక్తుల పాపాలను నీవు వెంటనే భక్షిస్తావు కనుక‘పాపభక్షణుడు’అనే పేరు కూడా నీకు కలుగుతుంది. కనుక ఓ కాలరాజా? సమస్త నగరాల కంటే శ్రేష్ఠమైనది, వెంటనే ముక్తిని ప్రసాదించేది, నాకు ఇష్టమైన, నేను స్వయంగా నివసించే కాశీనగరానికి రక్షకునిగా నీకు సర్వకాలాల్లో గొప్ప ఆధిపత్యం ఉంటుంది. కాశీలో ఉండే పాపాత్ములను దండించేవాడివి నీవే!”అంటూ పరమేశ్వరుడు కాలభైరవుణ్ణి ఆశీర్వదించాడు.

ఇలా వివిధ పేర్లతో భైరవుడు చేసే పునులను కలిపి వరాలను ఇచ్చాడు పరమేశ్వరుడు. ఆనాటి నుండి సమస్తదేవీదేవతలు భైరవుణ్ణి చూసి భయపడసాగారు. ఈ కాలభైరవుడు కేవలం శంకరుని ఆజ్ఞాకారిగా ఉంటాడు.

'కాలభైరవాష్టమి'తిథే కాలభైరవ జయంతి అని, కాలభైరవ అష్టమీ వ్రతమని ప్రఖ్యాతి చెందింది. ఈవిధంగా భైరవుణ్ణి పూజిం చటం వల్ల విశ్వేశ్వరుని అనుగ్రహం సులభంగా పొందగలం. కాల భైరవుని పేరుతో అష్టకం కూడా ఉంది. దానిని 'కాలభైరవ అష్టకం' అంటారు. దీనిని ఆదిశంకర భగవత్పాదులవారు రచించారు. ఈ కాలభైరవాష్టకం చాలా ప్రభావవంతమైనది. 'కాశికాపురాధినాథ కాల భైరవం భజే' అని మకుటంతో ఈ అష్టకం రచింపబడింది. ప్రతి నిత్యం కాలభైరవ అష్టకాన్ని పఠిస్తే మానవుల పాపాలు నశించటమే కాక, రోగబాధలూ తగ్గిపోతాయని, శివానుగ్రహం కలుగుతుందని ప్రసిద్ధి ఉంది.

**కాలభైరవాష్టమి వ్రతాచరణతో శివానుగ్రహం తథ్యం.**

## శంఖోత్సవం

తమినాడులోని, తంజావూరు జిల్లాలో, తిరుచెదవూర్‌కి ఒక ప్రత్యే కత ఉంది .కార్తికమాసంలో 1008 శంఖాలను ఊరేగింపుగా తీసి కొని వెళ్లి వాటిని నీటితో నింపి స్వామికి అభిషేకం చేయడం ఇక్కడే కుంభాభిషేకం జరిగింది.

యముని బారినుండి మార్కండేయుణ్ణి రక్షించే కథకూ ఈ క్షేత్రానికీ సంబంధం ఉంది. ఇక్కడ మూర్తిని 'కాలసంహారమూర్తి' అని పిలుస్తారు. యముడు, ఆ మూర్తికి ఎదురుగా ప్రతిష్ఠింపబడ్డాడు. యమునిపై కరుణించి శంకరుడతనిని బతికించినట్లు కథ. కాల సంహారమూర్తి పాదాల కింద యముని మూర్తి, ప్రార్థిస్తున్న మార్కండేయ విగ్రహాన్ని చూడవచ్చు.

జ్ఞానసిద్ధి కోసం బ్రహ్మ, శంకరుణ్ణి ప్రార్థించాడని, ఒక మారేడు బీజాన్ని ఇచ్చి ఇది ఎక్కడ మొలుస్తుందో అక్కడ తపస్సు చేయవల సిందని చెప్పాడని అదే ఈ స్థలమని, దీనిని బిల్వవనమని అంటారని కథ.

దేవాసురులు క్షీరసారాన్ని మథించగా అమృతం పుట్టిందని, దానినొక కుంభంలో ఉంచి స్నానానికి వెళ్లగా, ఆ కుంభం శివలింగాకారం ధరించిందని దీనిని అమృతలింగమని అంటారు మరొక కథ.

ఈ ఆలయంలో నూరు స్తంభాల మంటపం ఉంది. గర్భగృహం ఎదుట శంఖమంటపం ఉంది. ఇక్కడే 1008 శంఖాల నుంచి అమృత ఘటేశ్వరునకు ఆ నీటితో అభిషేకం చేస్తారు. మార్కండేయుడు కార్తిక మాసంలో ఉత్తరావర్త దక్షిణావర్త శంఖాలతో మొదట అభిషేకం చేశడని, దానికి గుర్తుగా ఈనాటికీ శంఖాభిషేకం చేస్తారు. ఆ మాసంలో ప్రతి సోమవారం, ఈ అభిషేకం ఉంటుంది. అమ్మవారి పేరు అభిరామ అమ్మీన్. ప్రత్యేకంగా ఈమెకొక ఆలయం ఉంది.

ఇక్కడొక కథ చెబుతారు. తంజావూర్ ప్రభువైన సర్ఫోజీరాజు ఒక రోజు రాగా అక్కడున్న అభిరామభట్టర్ అనే విద్వాంసుడు ధ్యానంలో ఉండగా ఈరోజు అమావాస్యయా లేక పూర్ణిమా అని అడిగాడు. కాని, ఆ రోజు అమావాస్యయే. ధ్యానమగ్నుడవడం వల్ల భట్టర్, ఈనాడు పున్నమి అని అన్నాడు. తరవాత పొరపాటు గ్రహించాడు. చితిని ఏర్పాటు చేసికొని మంటల్లో అమ్మవారిపై శ్లోకాలతో అర్చించాడు. భక్తికి చలించి తన కార్ణాభరణాన్ని రాత్రి విసిరివేసింది. చిమ్మచీకటిరాత్రి వెన్నెల రాత్రి అయింది. అప్పటికే వంద శ్లోకాలు పూర్తయ్యాయి. రాజు, కవికి పాదాభి వందనం చేసి కానుకలు అర్పించాడు. శంఖాభిషేకం జరిగే రోజున ధర్మపురం అధీనానికి చెందిన పీఠాధిపతి పాల్గొంటాడు.

కుంగులీయ కలయ నాయనార్ అనే భక్తుడు, నిత్యధూపానికై ఉన్న డబ్బంతా ఖర్చుపెట్టాడు. భార్య, తన తాళిబొట్టును ఇచ్చి దీనినమ్మి దినవెచ్చాలు తీసుకొని రమ్మని భర్తతో చెప్పింది. దానినమ్మి ఆ డబ్బునూ ధూపానికై ఖర్చుపెట్టాడు. భక్తువానుడీతని భక్తికి మెచ్చి కనకవనర్షం కురిపించాడని అంటారు. ఈ భక్తుని విగ్రహం కూడా ఈ ఆలయంలో ఉంది. అట్లే కరినాయనార్ అనే భక్తుడు ఈ స్వామిని సేవించినవారిలో ఉన్నాడు. సుమారు 35 సంవత్సరాల వెనుక ఇటీవలనే అమృతపుష్కరిణిని పనరుద్ధరించారు. ఇందు మార్కండేయ తీర్థం, యమతీర్థం కాడా ఉన్నాయి. శిల్పకళాశోభితం కాకున్నా గర్భాలయం వెనుక కొన్ని శాసనాలున్నాయి. రాజరాజచోళుడు, విజయరాజేంద్రుడు, కృష్ణదేవరాయలు పునరుద్ధరణ కావించిన మహారాజులు. తిరుజ్ఞాన్ సంబంధర్, సుందరమూర్తి, సేక్కియార్, అరుణగినాథులు మొదలగువారు స్వామిని నోరార కీర్తించారు. చైత్రమాసంలో బ్రహ్మోత్సవాలు, కార్తిక మాసంలో అఖండ శివనామ స్మరణలతో దద్దరిల్లుతుంది.

– దేవరకొండ శేషగిరిరావు






**శ్రీకాకుళం పట్టణములోని పి.ఎన్. కాలనీకి ఆనుకొని గేటెడ్ లే అవుట్‌లో తక్కువ ధరకే స్థలములు దొరుకును. కంపౌండ్ గోడ, మెయిన్ గేటు, తారు రోడ్డు, సిమెంట్ కాలువతో బృందా వనము లాంటి లే అవుట్, పి.ఎన్. కాలనీ నుండి బండిపై 5 నిమిషముల ప్రయాణం, మన పట్టుశాలీలకు ప్రత్యేక తగ్గింపు.**

సెల్ : **9704553961**

## KULASEKHARA METTU / KULASEKHARAPPADI

Kulasekharappadi is just before Sri Venkateswara in Sri Vari garbhaalayam. It is named after the Alwar Kulasekhara. Let us know little biography of the Alwar and also about the greatness of the Kulasekara Mettu in the temple.

Kulashekhara Varman also known as Kulashekhara Alvar was one of the 12 Alwars. Kuleshekara alwar was born in the 27th year after the beginning of the Kali Era (3102 BC) which is 3075 BC. Hamsam of Sri Vishnu's Sri Kousthubam (garland), he was born in Prabhava year, Maasi month, Sukla Dvadasi, Friday in Punarpoosa Natshatram (Star). He is considered the seventh in the line of the twelve azhwars. He authored in Sanskrit Mukundamala and Perumal Tirumozhi, which is compiled as a part of Nalayira Divya Prabandham. He is also the author of the Sanskrit works such as Tapatisamvaranam, Subhadra dhananjaya and Vichchinnabhiseka.

Kulasekhara was the king of Chera naadu (Kerala). On seeing the greatness and the masculine character of Kulasekharar, a Pandiyan king offered his daughter to marriage to Kulasekarar. He has expanded his territory by invading the war and capturing the various empires. Kulasekarar had a great attention towards hearing the purana stories. Likewise, one day an old yogi was called to tell a story in the puranas. On hearing the story of Sri Ramar, Kulasekharar was deeply attracted by the life of Sri Ramar and he totally surrendered towards Sri Ramar. The next day, the old yogi explained about the war scene that happened in Ramayana. Upon hearing the Sri Rama- Ravana yuddham, he was deeply moved by this scene, Kulasekarar thought something harm was going to happen for Sri Ramar. He ordered his army to get ready for the war. Such was his involvement towards Sri Rama. He became propagating Sri Vaishnavism and sung in praise of Perumal with bhakthi.

**Kulasekharappadi :** He wished to be a stone–step (Padi / Metttu) before Perumal and hence the slab in front of Balaji (at TTD) is known as Kulasekharappadi. (…Padiyaay kidandhu Vun Pavalavaazh Kaanbene –Tamil paasuram). Gold sheets are embedded on all the sides of this Padi / Metttu (Bottom, sides and top). Anna prasadams and cooked prasadams are all placed for Naivedhyam before this Kulasekharappadi (Kulashekara Mettu). The prasadams taken inside crossing the Kulasekharappadi are Milk, Butter, Fruits, Pesarapappu pannaram and 'Maathra' (a variety of curd rice- the first naivedhya prasadam during early morning every day). Only Archakars and Jeeyar can cross the Kulasekharappadi and go to Garbhagruham of Sri Varu. No other person is allowed. A curtain is spread at Kulashekarappadi by archakars and daily Anushtanam like Dhantha dhavanam (brushing teeth) for Perumal is done. Then the milk sent from Mahanth matam is offered to Moolavar followed by butter.

Thomaala Seva is offered to Moolavar two times a day, morning and evening. These flowers come from 'yamunothara'-flowers room. Sannadhi golla with 'pownju' (torch) on hand invites 'ekangi' (representative of Jeeyar) from yamunotharai. Ekangi will carry the flower basket on the head and goes inside the Kulashekarappadi near the Moolavar.

Nivedhana prasadham is kept in a new mud-lid (called Odu in Tamil) always and offered to Moolavar. This is the only prasadam kept inside the Kulashekarappadi, whereas all other nivedhyam like laddu, etc are placed outside the Kulashekarappadi. 'Maathra' curd rice is served in a broken mud-pot (Matti Odu). This is in recognition of bhakthi of Bheema, a potter ( Kuruvai nambi) who offered food in a mud lid ( matti mookudu) to Perumal. God has consumed happily and was pleased to accept it daily as the first food to Him, in the same style of offering in a mud-lid.

**- Polani T Raghuram, Bengaluru**

## VIVAHA PARICHAYA VEDIKA

**WANTED BRIDEGROOM:**

**Vadaga Adilaxmi**
D/o Vadaga Venkata Rao , Age-36, Srikakulam - 5320001. Ph : 9441630173, 9440512809

**D. Sireesha**
DOB- 14-11-1986, B.Tech MBA , Star - Aswini, Ph : 9848190045

**Danda Priyanka**
Age-23, Btech-ECE, Ponduru, S/o Koteswara Rao, Srikakulam Disrict, Ph : 8374744716, 9493905787.

**Valtani Kavya Laxmi**
Hight - 5.4, DOB -22-06-1990, D/O Madhava Rao, Education - B.Tech (EEE), Gotram- Vamadeva Marshi, LB Nagar, Hastinapuram, Hyderabad, Ph : 9290610400, 7382805814

**Gutuku Lalitha**
D/O Late Ramana, DOB- 06-07-1990, Raasi- Jaista Vruchichaka, M.Pharmacy PHD Studies, Gotram-Koundinys Mahamuni,
Ph : 9701466058

**Doona Keerthi**
DOB -06-08-1991, Do Pandu Ranga Rao,
Gotram- Ganesh Maha Muni, Ph : 9490009635, 9948535977

**WANTED BRIDE :**

**Guntuku Anilkumar**
S/o G.Buchi Babu, Ponduru, DOB- 19-05-1985, Edu-MCA,
Job- Software Prof (Game It Solution Hyd), Ph : 8977624544

**Guntuku Sankara Rao**
B.Tech, Wipro Engineer, Ph : 9949848022

**Allamsetti Manikanta**
S/o A.Krishna Rao, Srikakulam, DOB-16-07-1987, Edu -MBA, Marketting Manager, Ph : 9030905205

**Guntuku Santhosh**
Education- B.Tech MBA, Working ACRO, Central Govt, DOB - 1988, Ph : 9491616785, 8142711515

**Danda Sankara Rao**
Jadapeta , Srikakulam, Education : B.Tech, Software Engineer Age- 25, DOB - 18-06-1989, ( Housing HIB), Working in Tech

Date of Publishing : 05-02-15
Date of Posting : 07-02-15

Democracy ( Hyderabad), Ph : 9492421200, 9700111923, 9493290362

**Basawa Girish Kumar**
S/o B.Janardhana Rao, DOB- 27-05-1984, Edu- B.Tech , BHEL Employee Star-Dhanista, Raasi - Makara
Contact-040-23020664, 8096996701

**Danda Vinodh Kumar**
Age-25, B.Tech-CSE, S/o Koteswara Rao Teacher Engineer TCS Ponduru, Ph : 9493905787, 8374744716

**Vadaga Chandra Sekhar Rao**
S/o V. Radha Krishna, Bonthala Konduru, DOB - 01-06-1984 , Raasi- Midhunam, Edu- Intermediate, Working of Sound Engineer, Star- Aarudhru, Ph : 9603195399


**Danda Vinay Kumar**
S/o D. Sadasiva Rao, B.Tech CSC, Raasi-Poorvashada Dhanusu Raasi, Gotram- Sowdillya Mahamuni, Ph : 9440906503

**Pachila Praveen Kumar**
DOB -26-01-1986, Education - MSC, 12-2-416/15/1, Mahesh Nagar Colony, Gudimalkpur, Mehdipantnam, Hyderabad. Ph : 8790524139, 9397840900

**K Maha lakshmi@ Manjula**
DOB : 19.06.1988, Qualifiction : MCA, Working at :M/s Congnigent Technology Services, Chennai, Star : Magham, Rasi : Simham, S/O : Polani Kulasekharam, M/O : Shanthi, Address : 44, MCM Garden , 1st street, Old Washermen pet, Chennai-21. Ph : 9566162522, 9600824300

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA PBHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-18** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222